LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

*అంధత్వ నిర్మూలనకు ప్రభావవంతమైన మద్దతుకై*

# నిరుపమాన భౌగోళిక పురస్కారాన్ని పొందుతున్న ఎల్వీపిఇఐ:

# 'గ్రీన్బెర్గ్ బహుమతి – అంధత్వ అంతం 2020'

**హైదరాబాదు: డిసెంబర్ 08, 2020:** అత్యంత ప్రతిష్టాత్మక 'గ్రీన్బెర్గ్ ప్రైజ్ - ఎండ్ బ్లైండ్నెస్ 2020' అందుకున్న కొద్దిమందిలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపిఇఐ) ఒకటి. అంధత్వ నిర్మూలనకు వారి కృషి ఆధారంగా విజేతలను ఎంపిక చేస్తారు. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపక-అధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావుకు ఈ పురస్కారాన్ని 'ఔట్ స్టాండింగ్ అఛీవ్మెంట్ ప్రైజ్' విభాగంలో అందజేస్తారు.

తన 19వ ఏట కంటిచూపు కోల్పోయిన డా సాన్ఫర్డ్ గ్రీన్బెర్గ్ మరియు ఆయన భార్య సూసన్ అంధత్వాన్ని నిర్మూలించడానికి రూపొందించిన ఒక ఉద్యమం 'ఎండ్ బ్లైండ్నెస్'. జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీలోని విల్మర్ ఐ ఇన్స్టిట్యూట్ గవర్నర్ల బోర్డుకు డా గ్రీన్బెర్గ్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు అంధత్వాన్ని అంతంచేయడానికి జరిపే పోరాటంలో మార్గనిర్దేశకులైన వైజ్ఞానిక మరియు వైద్య సంఘాల కృషికి గుర్తింపుగా 2012 సంవత్సరంలో ఈ పురస్కారాన్ని ప్రకటించారు.

"3000కు పైగా బలగం ఉన్న ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కుటుంబం మరియు ప్రపంచమంతటా ఉన్న సంస్థ అనేక మద్దతుదారుల తరఫున ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకోవడాన్ని నేను వినమ్రంగా మరియు గౌరవంగా భావిస్తున్నాను. 2020 సంవత్సరానికి నివారించగల అంధత్వాన్ని నిర్మూలించడం గత రెండు దశాబ్దాలకు పైగా ప్రపంచ నేత్ర సంరక్షణా సమాజానికి ఒక ఆకాంక్షగా ఉన్నది. ఈ భౌగోళిక కృషిలో మా సహకారాన్ని గుర్తించినందుకు సాన్ఫర్డ్ అండ్ సూసన్ గ్రీన్బర్గ్ ఎండ్ బ్లైండ్నెస్ ఫౌండేషనుకు మా కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. ఇతర విజేతలకు నా హృదయపూర్వక అభినందనలు," ఉద్వేగంగా అన్నారు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపక-అధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావు.

గ్రీన్బెర్గ్ బహుమతి గ్రహీతలలో బలహీనపరిచే స్థితిని అంతం చేయడానికి జరిపే పోరాటంలో ఆశ్చర్యజనకమైన పురోగతులకు మార్గదర్శకత్వం వహించిన శాస్త్రీయ మరియు వైద్య సంఘాల సభ్యులున్నారు. బహుమతి గ్రహీతలను రెండు విభాగాలుగా సత్కరిస్తున్నారు: అంధత్వ నివారణ మరియు చికిత్స దిశలో విస్తార ప్రగతికి ప్రాధాన్యతనిస్తూ అత్యుత్తమ సాధన బహుమతి; మరియు ఈ పురాతన శాపాన్ని అంతంచేయడంలో గణనీయమైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్న శాస్త్రవేత్తల పరిశోధనకు నిధులను సమకూర్చే విజనరీ బహుమతి.

3 మిలియన్ డాలర్లు బహుమతి ధనంగా ఇవ్వబడే గ్రీన్బెర్గ్ బహుమానం వ్యాపారం, రాజకీయాలు, నాగరికత, కళ, సంగీతం మరియు వినోద ప్రపంచాలలోని ప్రముఖ శాస్త్రవేత్తలు మరియు వ్యక్తుల చారిత్రాత్మక ఉమ్మడి కృషికి పరాకాష్ఠ దశ. ఎల్విపిఇఐ ఈ పురస్కారాన్ని భారతదేశంలోని మరొక సంస్థతో పంచుకుంటున్నది.

పురస్కార ప్రదానోత్సవాన్ని చూడటానికి వివరాలు: గంటసేపు జరిగే పురస్కార ప్రదానోత్సవం ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. ఇది https://endblindness2020.com/ లో ఉచితంగా అందరికీ అందుబాటులో ఉంచబడుతుంది. ఇది సోమవారం, డిసెంబర్ 14వ తేదీ 19:00 ఈఎస్టీ; భారతీయ కాలమానం ప్రకారం మంగళవారం, డిసెంబర్ 15వ తేదీన ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది.

పురస్కార ప్రదానాన్ని ప్రత్యక్షంగా చూడండి: https://endblindness2020.com/

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; 5 పట్టణ నగర మరియు 196 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

కన్సల్టెంట్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఫోన్: +91 040 68102371; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org

వెబ్-సైట్: www.lvpei.org